క్లుప్తంగా

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిట్వేలి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు పీఎం శ్రీ నిధుల ద్వారా మంజూరైన దుస్తులను స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఏబీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఎంతో నిబద్ధత, క్రమశిక్షణతో సేవాభావం అలవరుచుకోవాలని సూచించారు. స్కౌట్ మాస్టర్లు నవీన్‌కుమార్, చినబాబు, గైడ్ కెప్టెన్లు శిల్పకళ, వెంకట సుహాసినీ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, దుర్గరాజు, బాలాజీ నాయక్, రాజశేఖర్, షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు

రాజంపేట టౌన్: పట్టణంలోని ఆదిశంకరాచార్యుల ఆలయంలో ఈ నెల 30వ తేదీ నుంచి మే 2వ తేదీ వరకు ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ అద్వైత సమితి అధ్యక్షుడు ప్రగడ వల్లభరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిత్యం ఉదయం అభిషేక పూజలు, వేదపారాయణం, శారదాంబికకు కుంకుమార్చన ఉంటాయన్నారు. అలాగే సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు. మే 2న బ్రాహ్మణ వటువులకు ధర్మోపయనములు ఉంటాయన్నారు. బ్రాహ్మణ వటువులకు సంప్రదాయ వస్త్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అదేరోజు సాయంత్రం శంకరాచార్యులు, శారదామాత ఉత్సవ విగ్రహాలను ఊరేగించనున్నట్లు వల్లభరావు తెలిపారు.

గంగమ్మ గుడి పున:ప్రతిష్ట


గంగమ్మ తల్లి

ఓబులవారిపల్లె: మండల కేంద్రంలోని శివశంకరాపురంలోని బలిజపల్లి గంగమ్మ గుడి పున ప్రతిష్ట కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు గంగమ్మ గుడి పున:ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ప్రజలు భక్తి శ్రద్దలతో అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన


ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను వేరు చేస్తున్న విద్యార్థుల

చిట్వేలి: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ఈవేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఎలక్ట్రానిక్ పరికరాలను శుభ్రం చేసి పనికిరాని వాటిని డంప్‌కు చేర్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, దుర్గరాజు, ఎలక్ట్రానిక్ ఇన్‌స్పెక్టర్ నాగమణి, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న స్థానికులు

రాయచోటి జగదాంబసెంటర్: రాయచోటి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద చలివేంద్రం, అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేసినట్లు కురుబ ఎంప్లాయిస్ ఎంపవర్‌మెంట్ సొసైటీ(కీస్) కార్యదర్శి చెన్నకేశవులు, వైస్ ప్రెసిడెంట్ బీసీ.రమణ తెలిపారు. గుంటూరు జిల్లా జిల్లెల్ల మూడీ అనసూయ మాత విద్యా సంస్థ పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో శివయ్య, రామకృష్ణాంజనేయులు, డా.మదన్‌మోహన్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అమాయకులపై కేసులు దారుణం

రాయచోటి అర్బన్: చిరుత మృతి సంఘటనలో అమాయక రైతులపై కేసులు బనాయించడం దారుణమని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని రాయుడు కాలనీలో స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె మండలం పొన్నూటిపాళెం గ్రామంలో కొద్ది రోజుల కిందట వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని చిరుతపులి విలవిలలాడిందన్నారు. గ్రామస్తులు, రైతులు అటవీ అధికారులకు చెప్పినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో చిరుత చనిపోయిందన్నారు. తమకు సమాచారం ఇచ్చిన గంగాధర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డిలపై అటవీ అధికారులు కేసులు బనాయించి జైలుకు తరలించడం దారుణమన్నారు. విచారణ జరిపించి న్యాయం చేయాలన్నారు. రామాంజనేయరెడ్డి, నరసింహులు, చిన్నప్ప పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు


విష జ్వరంతో మంచానికే పరిమితమైన యువతి


గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న తాగునీటి ట్యాంకు

– అపరిశుభ్రంగా నీటి ట్యాంకు

సిద్దవటం: మండటంలోని జంగాపల్లె ఎస్సీ కాలనీలో గత రెండు వారాలుగా విష జ్వరాలు విజృంభిస్తున్నా.. వైద్య సిబ్బంది పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విష జ్వరాలు, ఒళ్లు నొప్పులు, దగ్గు, తలనొప్పి బారిన పడి కొందరు మంచానికే పరిమితమైయ్యారు. కొందరు జ్వర పీడితులు కడప, తిరుపతి ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద, తాగునీటి ట్యాంకుల వద్ద డ్రైనేజీ కాలువలో మురుగు నీరు చేరడంతో దోమలు విపరీతంగా పెరిగాయని స్థానికులు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు వైద్యం అందించాని గ్రామస్థులు కోరుతున్నారు. కడప డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు వివరణ కోరగా జంగాలపల్లె ఎస్సీ కాలనీలో వైద్య సిబ్బంది పర్యటించి మందులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గంగాభవానీ ఆలయంలో చండీ హోమం


ఆలయంలో భక్తులు

సిద్దవటం: మండలంలోని మాధవరం–1 పంచాయతీ బంగారుపేట శివారున వెలసిన గంగాభవానీ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం వేద పండితులు నవ గ్రహ చండీహోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పెద్ద సుబ్బరాయుడు, రామక్రిష్ణయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతి హోమం, రుద్ర స్వాహాకార హోమం, లక్ష్మీ సహస్ర నామ హోమం, వాస్తు, సర్వతోభద్ర మండల హోమం, దుర్గా సరస్వతీ సూక్త హోమం, దేవి సూక్తహోమం, శాంతి హోమం, కూష్మాండబలి ప్రదానం నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి, కుంభాజల ప్రోక్షణం, మంగళ హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై గంగా భవాని అమ్మవారికి పూజలు చేసి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

పట్టణాభివృద్ధికి కేఎంఎల్ ట్రస్ట్ చేయూత

రాజంపేట: రాజంపేట పట్టణాభివృద్ధికి కేఎంఎల్ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనిస్తుందని కేఎంఎల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేఎంఎల్.నరసింహ తెలిపారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను శనివారం ఆయన కలిసి రాజంపేట పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం విలేకరులతో నరసింహ మాట్లాడుతూ రాజంపేట బైపాస్ క్రాస్‌లో(చక్రాల మడుగు) స్థలం కేటాయిస్తే రూ.3 0లక్షల నుంచి రూ.50 లక్షలు వెచ్చించి టాయిలెట్ నిర్మిస్తామన్నారు. పట్టణాన్ని దత్తత తీసుకునేందుకు తమ ట్రస్టు ముందడుగు వేస్తుందన్నారు.

నేడు నల్లాబత్తుని వారి గురువు దేవర

- 40 సంవత్సరాల తర్వాత నిర్వహణకు భారీ ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులు


ఇరుగులమ్మ తల్లి

గాలివీడు: 40 సంవత్సరాల తర్వాత నల్లాబత్తుని గురువు దేవర నిర్వహించేందుకు గ్రామాలు సన్నద్ధమవుతున్నాయి. తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం పెడకంటి కాపులలో అతి పెద్ద గురువైన స్వామికి 1986 నుంచి వివాహం చేసుకున్న ప్రతి ఒక్కరూ బలిదానం ఇవ్వడం పరిపాటి. ఈ నేపథ్యంలో మళ్లీ 40 సంవత్సరాల తర్వాత సంప్రదాయ బద్ధంగా ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని గోపనపల్లె, పూజారివాండ్ల పల్లె వాసుల ఆచారం ప్రకారం నల్లాబత్తుని గురువు దేవర ఆదివారం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు. నల్లాబత్తుని వారి వంశీకులు సంప్రదాయంబద్ధంగా తెల్లవారుజామున రెండు గంటల నుంచి దేవర కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గోపనపల్లె, పూజారి వాండ్లపల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉండడంతో ఉదయం 11గంటలకు అన్నదానం ఏర్పాటు చేశారు.

విజయగణపతి, జ్ఞాన సరస్వతీదేవి విగ్రహావిష్కరణ


విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి జెడ్పీ పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలల్లో విజయ గణపతి, జ్ఞాన సరస్వతీదేవి విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు. శిల్పి ఆనందాచారి, రాజేశ్వరి దంపతులు విజయ గణపతి విగ్రహాన్ని, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ మీసరగండ నాగేంద్ర ప్రసాద్, శ్రీదేవి దంపతులు జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రెండు విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయలలిత కుమారి, ఖాదర్‌బాషా, వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, లక్ష్మీ నారాయణ, రవిశంకర్‌రెడ్డి, మస్తాన్, తులసీ, స్వర్ణలత, గౌరీ, గీతా రమణమ్మ, జివి ప్రసాదరావు, పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ కుటుంబాన్ని ఆదుకుంటాం


కార్యకర్తను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

గాలివీడు: మండలంలోని ఎగువగొట్టివీడు ఉప సర్పంచ్ శంకరయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఉప సర్పంచ్ శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబీకులను శ్రీకాంత్ రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం తమటంవాండ్లపల్లెకు చెందిన కార్యకర్త రాజశేఖర్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సుదర్శన్‌రెడ్డి, మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, చిన్నరెడ్డి, అమానుల్లా, మల్లికార్జుననాయుడు, ఉమాపతిరెడ్డి, రామాంజులురెడ్డి, ఉమా ప్రభాకర్, అబ్దుల్ రహీం, ధర్మారెడ్డి, ధనంజయరెడ్డి, వల్లపు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

నువ్వుల విత్తనాల నమూనాల సేకరణ


నువ్వులను పరిశీలిస్తున్న బద్వేల్ ఏడీఏ నాగరాజ

సిద్దవటం: నువ్వుల పంటకు సంబంధించిన విత్తన నమూనాలను సేకరించినట్లు బద్వేల్ ఏడీఏ నాగరాజ తెలిపారు. సిద్దవటం మండలం నేకనాపురంలో శనివారం పొలంబడి నిర్వహించారు. ఏడీఏ నాగరాజ మాట్లాడుతూ సేకరించిన నువ్వుల విత్తనాలను ల్యాబ్‌కు పంపి ఎలాంటి రసాయనాలు వాడలేదని ధ్రువీకరించిన తరువాత రైతుకు స్కోప్ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారన్నారు. తద్వారా రైతులు పండించిన ఉత్పత్తులకు అధిక ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. ఏపీఎస్‌ఓపీసీఏ జిల్లా ఇన్స్పెక్టర్ ఆకుల వంశీ ఏకశిలా ఏఫ్‌పీఓలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, కె. మౌనిక, సందీప్ సింహ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆకేపాటి జన్మదిన వేడుక


రాజంపేట టౌన్: కేక్ కట్ చేస్తున్న ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, పోలా రమణారెడ్డి


రాయచోటిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


వీరబల్లి: ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ


నందలూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాజంపేట టౌన్: ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ఘనంగా నిర్వహించారు. కాకతీయ విద్యా సంస్థల అధినేత పోలా రమణారెడ్డితో కలిసి తొలుత కేక్ కట్ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు కేక్ తినిపించుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, పోలా రమణారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఆహర్నిశలు కృషి చేసే అమర్‌నాథ్‌రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో అమర్‌నాథ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నట్లే.. మరో ఏడాదిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను విజేతలుగా నిలిపేందుకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి రవి, గౌస్, కసిరెడ్డి రాజారెడ్డి, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, దండుగోపి, నాగాశేఖర్‌రెడ్డి, సనిశెట్టి నవీన్ కుమార్, మిర్యాల సురేఖ, జెసిబీ శివారెడ్డి, దాసరి పెంచలయ్య, దయానంద, ఖాజామొహిద్దీన్, మసూద్, గోవిందు బాలకృష్ణ, రామ్‌నగర్ శివ, జాహీద్‌అలీ, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నందలూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకను స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుండు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో గొబ్బిళ్ల త్రినాథ్ యాదవ్, అరిగెల సౌమిత్రి, షేక్షావలి, షేక్, ఆకేపాటి జగదీశ్వర్‌రెడి, సుబ్బరామిరెడ్డి, బూసిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రభాకర్, నాగ సుబ్బయ్య, భాస్కర్‌యాదవ్, ఆనాల మధుయాదవ్, ఇబ్బుబాయ్, నవాబ్, విజేయుడు, గోల్డ్ మస్తాన్, ఎముక దుర్గయ్య, రవిరాజు, ఆదినారాయణ, మహబూబ్ బాష, కొర్లకుంట సుధాకర్, మోడపోతుల సుధాకర్, బ్యాంకు నారాయణ, ఖాదర్ వల్లి, మాధవరం ఎంపీటీసీ శివయ్య, నాగేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, ఏలుమలై, పనతల గంగయ్య, దేవి, శిరోమణి పాల్గొన్నారు.

రాయచోటి టౌన్: రాజంపేటి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాయచోటి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు గాలివీటి వివేకానందరెడ్డి, తాటిగుట్ల అమర్‌నాథ్‌రెడ్డి, మాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కొలిమి హరూన్‌బాషా, సంతోష్‌రెడ్డి, మణిరాజు, యం.నరేష్, రమా జయచంద్ర, ఇంతియాజ్, టైగర్ యూసుఫ్‌ఖాన్, నరేంద్రనాయుడు, బీవీ.రమణ, మాదిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ప్రసాద్‌రాజు, సర్దార్‌ఖాన్, పురుషోత్తమ నాయుడు, కుమార్ నాయుడు, సంజీవకుమార్‌రాజు, రమణయ్య, చలమారెడ్డి, సిద్దారెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఏవీ.రమణ, సురేష్‌కుమార్‌రెడ్డి, ఫైజన్, హుస్సేన్, సంతోష్‌కుమార్‌రెడ్డి, శివకుమార్, పగడాల సాయిరాం, గంగాధర్ తదితరలు పాల్గొన్నారు.

వీరబల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శాసనసభ సభ్యులు ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి గోపీనాథ్ రెడ్డి, శివరాం, మణిరాజు, సుబ్బరామరాజు, తారకేశ్వర్ రెడ్డి, శివరాంగౌడ్, చక్రధర్, తౌఫిక్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం


దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న డివిజనల్ ఉద్యాన శాఖ అధికారిణి సింధూరి

ఒంటిమిట్ట: మండలంలో ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని డివిజనల్ ఉద్యాన శాఖ అధికారిణి సింధూరి తెలిపారు. చింతరాజుపల్లి, ఒంటిమిట్ట పంచాయతీల్లో దెబ్బతిన్న పంటలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 38 హెక్టార్లలో సాగు చేసినపంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరు

గాలివీడు: ఎస్సీ కార్పొరేషన్ కింద రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరైయినట్లు ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిట్ విలువ రూ.3లక్షలు కాగా, ప్రభుత్వం లక్ష రూపాయల రాయితీ ఇచ్చిందన్నారు. బ్యాంకు రూ.1.85 లక్షల ఋణం మంజూరు చేయనుందని తెలిపారు. లబ్ధిదారుడు రూ.15వేల భాగస్వామ్యం ఇవ్వాల్సిందున్నారు. అర్హులైన వారు మే 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం


ట్రస్టుకు విరాళం అందజేస్తున్న శైలజ

నందలూరు: సౌమ్యనాథ స్వామి ఆలయ సమీపంలోని అన్నదాన ట్రస్టుకు నందలూరు హరిజనవాడకు చెందిన పత్తూరు శైలజ రూ.10116లు విరాళాన్ని ట్రస్టు కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు శనివారం అందజేశారు. చక్రాల రామసుబ్బన్న మాట్లాడుతూ అన్నదాన ట్రస్టు ద్వారా శని, ఆది వారాల్లో వేలాది భక్తులకు అన్నదానం అందజేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామయ్య, బలరాం, భక్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం.. అందరి బాధ్యత


రాజంపేట ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ


రాజంపేటలో చెత్త ఊడుస్తున్న ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ


సంబేపల్లెలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు


చిన్నమండెం: మానవహారంగా విద్యార్థులు


సుండుపల్లెలో మానవహారం


చిట్వేలిలో అవగాహనా ర్యాలీ

రాయచోటి జగదాంబసెంటర్: ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.హైదర్‌అలీ, వైస్ ప్రిన్సిపల్ ఎం.మునియానాయక్ మాట్లాడుతూ పెరుగుతున్న ఈ వేస్ట్, దాని ప్రభావాలు అంశంపై విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల పరిసరాలపై కలిగే దుష్పరిణామాలను వివరించారు.

రాజంపేట: స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర సంకల్పానికి కట్టుబడి పనిచేస్తామని రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సహదేవరెడ్డి తెలిపారు. రాజంపేట ఆర్అండ్‌బీ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో ఉన్న చెత్తా, చెదారం తొలగించి శుభ్రం చేశారు. డీఈ మధుసూదన్, పాల్గొన్నారు.

నందలూరు: ప్లాస్టిక్ కవర్లు నిషేదించడం అందరి బాధ్యత అని ఎంపీడీఓ రాధాకృష్ణంరాజు, సర్పంచ్ మోడపోతుల సుభాషిణి అన్నారు. నందలూరు నంచాయతీ పరిధిలో స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. మోడపోతుల సుభాషిణి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల నిషేధంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదని అన్నారు. మానవాళి మనుగడ వినాశనానికి ప్లాస్టిక్ ప్రధాన కారణం అవుతుందని, కవర్లు నిషేధించి గుడ్డ సంచులు వాడాలని పిలుపునిచ్చారు. అధికారులు సునీల్, నాగయ్య, హెడ్మాస్టర్ రవూఫ్‌బాషా, రాము, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండలంలోని దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

చిట్వేలి: స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎలక్ట్రానిక్ ఈ వేస్ట్‌పై చిట్వేలిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుటకు దుకాణం యజమానులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎల్‌వీ.మోహన్‌రెడ్డి, చంద్ర, సుబ్రహ్మణ్యంరెడ్డి, అధికారులు మోహన్, గిరిధర్, రామసుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సంబేపల్లె: పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ రామచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. పర్యావరణంపై అవగాహన కల్పించారు.

గాలివీడు: భావితరాల ఆరోగ్యమే ।స్వచ్ఛ ఆంధ్రా– స్వచ్ఛ దివస్‌₹ ఉద్దేశ్యమని ఎంపీడీఓ జవహర్‌బాబు అన్నారు. మండలసిబ్బంది, విద్యార్థులతో కలిసి శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

సిద్దవటం: మండలంలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని ఎంపీడీఓ ఫణిరాజకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహతాబ్ యాస్మిన్, రాజేష్, పాల్గొన్నారు.

సుండుపల్లె: స్వచ్ఛాంధ్ర- స్వర్ణాధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోవడం వలన భూమి, మానవుల ఆరోగ్యం రెండూ దెబ్బతింటాయన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బస్టాండు ఆవరణలో మానవహారంగా నిలిచి ప్రతిజ్ఞ చేశారు.

చిన్నమండెం: స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర లక్ష్యమని ఎంపీడీఓ శేఖర్‌నాయక్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్నమండెంలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఒంటిమిట్ట: మండలంలోని అటవీ శాఖ విడిదిగృహంలో ఒంటిమిట్ట ఇన్‌చార్జి అటవీ అధికారి బాల సుబ్రహ్మణ్యం, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగు నాయక్ ఆధ్వర్యంలో చెత్తా చెదారాన్ని ఊడ్చి పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఒంటిమిట్ట పంచాయతీ పరిధిలో సర్పంచ్ సుజాత, కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్: చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా ప్రజలందరూ పనిచేయాలని నినదిస్తూ శనివారం విద్యార్థులు, అధికారులు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. టోల్‌గేట్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగార్జున, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రామలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

రాయచోటి జగదాంబసెంటర్: వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించడం పేరుతో పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోకల ప్రభాకర్, జయసింహ ప్రసాద్ డిమాండ్ చేశారు. రాయచోటి కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్‌లో జాతీయ భద్రత ప్రమాదంలో ఉందన్నారు. ఎన్ఐఏ దర్యాప్తు చేసి దోషులను వెంటనే శిక్షించాలని కలెక్టర్‌ను కోరినట్లు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ.రమణారెడ్డి, మహేష్, ఆనందగజపతిరాజు, సుబ్బయ్యస్వామి, సుజన్ పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

వీరబల్లి: మండలంలోని సంఘంవాండ్లపల్లిలో శనివారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు సోమవారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజ్ కుమార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు పొంది పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

రాయచోటి జగదాంబసెంటర్: కురుబ ఎంప్లాయీస్ ఎంపవర్‌మెంట్ సొసైటీ, కురుబ సంఘం ఆధ్వర్యంలో వైద్యులు డా.మురళీమోహన్ సహకారంతో బాటసారులకు శనివారం మజ్జిగ వితరణ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు దివ్య పద్మావతమ్మ, రఘునాథ్, వెంకటరమణ పాల్గొన్నారు.